# దేవుని రాజ్యములో యూదులు అన్యులు యేకమైరి

# Jews and Gentiles United in God's Kingdom

**పాఠముఉద్దేశ్యము:** దేవుని రాజ్యమునందు కుమారులను వృద్ధిచెందించు ఆయన నిత్య సంకల్పము సమస్త జాతుల పాపుల నుండి నెరవేర్చబడినదని చూపించుట

**లేఖన భాగము** : లూకా 14:15-24; మత్తయి 22:1-14; అపొ. కార్య. 13:44-49; రోమా 15:7-12; ఎఫెసీ. 2:11-18.

## ఉపమానము చదువుట కొరకైన చారిత్రక విశ్లేషణ

లూకా 14:15-24

**స్థలము** : యెరూషలేమునందు లేదా యెరూషలేము సమీపములో, లూకా 13:22.

**సందర్భము** : సబ్బాతునందు ప్రముఖుడైన ఒక పరిసయ్యుని యింటి వద్ద, లూకా 14:1.

**సమయము** : యేసు యొక్క పరిచర్యలో చివరి అర్థ భాగము కావచ్చును.

**శ్రోతలు** : ధనవంతులైన పరిసయ్యులు మరియు ధర్మశాస్త్రము నందు ప్రవీణులు, లూకా 14:3.

**లక్ష్యము** : దేవుని రాజ్యమునందు విందునకు పిలువబడిన వారి పట్టికకు మరియు యేసు తన మిత్రులు విందునకు పిలువబడిన పట్టికకు మధ్య పోలిక (సారూప్యత)ను చూపించుటము. అట్టి పోలిక నేడు భక్తిపరులైన వారితో పోల్చుటకూడానైయున్నది.

**యేసు వేసిన బంధము** : దేవుని రాజ్యములో భోజనము చేయువాడు ధన్యుడని గ్రహించిన వ్యక్తి, యేసు ఈ ఉపమానముతో అక్కడ వున్న వారిని ఎదుర్కొను టకు అవకాశమును కలిగించెను. విందునకు వచ్చిన వ్యక్తి చెప్పిన మాట యేసు లూకా 14:12-14 నందు చెప్పిన ఆజ్ఞలచే ప్రోత్సహించబడి యుండవచ్చును. అతని యొక్క ఉద్దేశములు యేమైయున్నప్పటికి వాటిని మనము యేసునకు వదలి వేయుదము, అయితే ఆయన యెటువంటి సందర్భము లోనయి నను దేవుని రాజ్యము యొక్క ఉద్దేశమును పట్టుకొనెను. తండ్రిగా దేవుడు, పక్షపాతము లేకుండ ఆయన బల్ల యొద్దకు సమస్త ప్రజలను విందునకు ఆహ్వానించును. అది ఒకరిని బట్టి ఒకరు విజయము సాధించు పరస్పర ప్రయోజనకారియై యున్నది. యేసు చెప్పిన చివరిమాట నందు ముఖ్యమైన బంధము యున్నది, "ఏలయనగా పిలువబడిన ఆ మనుష్యులలో ఒకడును నా విందు రుచి చూడడని మీతో చెప్పు చున్నాననెను." 24వ వచనము. ధనవంతులు మరియు ప్రముఖులు ఆత్మ సంబంధమైన విందునకు సమయము లేకుండ నుండిరి. "ఆయన తన రాజ్యములో తన విందు నందు వారిలో ఎవ్వరును వుండరని యేసు చెప్పిన మాట ఆయనను పిలచిన వ్యక్తికి మరియు పిలువబడిన వారికి అర్థమైయుండ వచ్చును." వారు అహ్వానించబడలేదని కాదు గాని, అందరు ఆహ్వానించబడిరి, కాని వారికి వేరొక పనులు కలవు. అది వారి యొక్క ఇష్టముచే ఎంచుకొన్నది. ఉపమానములో, మూడవ పిలుపునందు, యేసు తన మనస్సు నందు అన్యులమైన మనలను పెట్టుకొనినట్లయితే, అది పిలచినవానికి మరియు వచ్చినవారికి విస్మయము కలుగజేయునదై యున్నది.

## ఉపమానము చదువుట కొరకైన చారిత్రక విశ్లేషణ

మత్తయి 22:1-14

**స్థలము** : యెరూషలేమునందలి దేవాలయము, మత్తయి 21:23.

**సందర్భము** : యూదుల పస్కా పండుగ, మత్తయి 26:17.

**సమయము** : యేసు సిలువ వేయబడుటకు ముందున్న వారమునందలి దినములలో, మత్తయి 20:17-19.

**శ్రోతలు** : ప్రధానయాజకులు మరియు పెద్దలు ప్రత్యేకించి శ్రోతలైయున్నారు. మత్తయి 21:23

**ఉద్దేశము** : యూదా నాయకుల యొద్ద నుండి దేవుని రాజ్యము తీసివేయబడిన తరువాత, ఆహ్వానములు అందరికి వెళ్లెను, వచ్చినవారు (ఆహ్వానితులు) తిరిగి జన్మించిన వారు మరియు విశ్వాసముచే జీవించుచుండిన వారైయున్నారు. వారందరు పరిశుద్ధులైయున్నారు.

**యేసు వేసిన బంధము** (hook): ఈ ఉపమానము అదే యూదా నాయకులకు యేసు 21వ అధ్యాయమునందు చెప్పిన ఉపమానములతో దగ్గరగా నున్నది. మొదటి పాఠము చూడుము. దుర్మార్గులయిన కాపుకాయు వారి ఉపమానము, చారిత్రకముగా, అనేక సంవత్స రముల నుండి దేవునికి నిష్ఫలులుగానున్న ఇశ్రాయేలీయులను చేర్చెను. ఈ ఉపమానము, చారిత్రకముగా, యేసు ఈ భూమిపై నున్న కాలము నకు మరియు రాజుగా ఆయన యొక్క తొలి సంవత్సరములకు మాత్రమే సంబంధించి యుండవచ్చును. యూదుల యొద్ద నుండి రాజ్యము తీసివేయబడును. ఒక సైన్యము యూదాదేశమునకు పీఠమైన యెరూషలేమును నాశనము చేయును. సువార్త సమస్త జనులకు, వారు మంచివారైనను,

చెడ్డవారైనను, ప్రకటించబడును. అయితే ఈ సరిక్రొత్త పరిస్థితులలో, కేవలము నీతిమంతులు ఆత్మ సంబంధమైన విందును ఆస్వాదింతురు. ప్రతి ఒక్కరు తమకుతామే బాధ్యులు.

ప్రభువుతో (సహవాసము) విందు భుజించుటకు వస్త్రములు ధరించు కొనని వారికి (నీతిమంతులుగా తీర్చబడనివారికి, రోమా 5:18) గెహన్నా వేచి వున్నదని యేసు ప్రకటన ద్వారా వేసిన బంధము కనిపించును. 13వ వచనము. అది ఆత్మ సంబంధమైన విందై యున్నది. కేవలము హాజరగుట సరిపోదు.

## ఉపోద్ఘాతము

యేసు ఉపమానములను మనము పఠించుటలోని మొదటి భాగము, భౌతిక ఇశ్రాయేలు మరియు యేసు రాజుగా ఉన్న దేవుని రాజ్యమును గూర్చినదై యున్నది. మొదటి పాఠమునందు దేవుడు అన్యుల నుండి ఇశ్రాయేలును ఎట్లు ప్రత్యేకపరచు కొనెనో మనము చూచితిమి. "నిన్ను ఆశీర్వదించువారిని ఆశీర్వదించెదను, నిన్ను దూషించువాని శపించెదను" (ఆది. 12:1-3) అని ఆయన అబ్రాహామునకు చెప్పి నప్పుడు, యూదులకు మరియు అన్యులకు మధ్య భేదమును కలుగజేసెను, దేవుని రాజ్యముపై యేసు రాజగు వరకు ఈ భేదము కొనసాగెను. ఆయన రాజుగా తన సింహాసనమును అధిరోహించిన తరువాత కూడా, సాధారణముగా అన్యులు ఆయన రాజ్యములోనికి బదిలీ అయివుండు అవకాశమును అనుభవించ లేదు. అది చివరగా దేవుడు అపొస్తలుడైన పేతురును కొర్నేలి, అతని యింటివారందరి యొద్దకు అపొస్తలుల కార్య గ్రంథము పదవ అధ్యాయమునందు సువార్త ప్రకటించు టకు పంపినప్పుడు సంభవించెను.

రెండవ పాఠమునందలి దుర్మార్గులయిన కాపుల ఉపమానము నొద్దకు మరల తిరిగివస్తే, ఎట్లు దేవుని రాజ్యముపై యేసు రాజైయుండెను మరియు దేవుడు ఈ లోకము యొక్క తన సృష్టి నుండి ఆశించిన ఫలమును దేవునికి అందించుటకు యేసు సంఘమును ఎట్లు నడిపించునో మనము నేర్చుకొంటిమి. యూదా ప్రజలు తమ యొక్క రాజుగా దేవుని యొక్క కుమారుని పరిపాలించమని నీవు భావించ వచ్చును. అట్లు వారు చెయ్యలేదు. ఆ ఉపమానము చెప్పినరీతిగనే చేసిరి, దేవుని కుమారుడైన యేసుక్రీస్తును వారు చంపిరి.

మూడవ పాఠమునందు, బాప్తిస్మమిచ్చు యోహాను యేసుక్రీస్తు కొరకు యూదా దేశమును సిద్ధపరచుటకు దేవునిచే ఎట్లు ఏర్పాటుచేయబడెనో మరియు దేవుని రాజ్యమునందలి నాణ్యమైన జీవితమును గూర్చి మనము నేర్చు కొంటిమి. యేసు చెప్పిన చాటు పద్యం మరియు ఉపమానము దేవుని రాజ్య సువార్త పట్ల యూదుల మొండి వైఖరిని అర్థము చేసుకొనుటకు మనకు సహాయము చేయును.

ఈ పాఠమునందు "రాజకుమారుని యొక్క వివాహము" మరియు "గొప్ప విందు"ను గూర్చి యేసుచెప్పిన ఉపమానములను మనము నేర్చుకొందుము. మనము నేర్చుకొనబోవు నియమములు ఈ పాఠము యొక్క ఉద్దేశమును స్థిరపరచును (నిర్థారించును). ఇది ఉపమానములకు సంబంధించిన వ్యాఖ్యానము కాదు అని జ్ఞాపకముంచుకొనుము, ఉపమానముల నుండి కొన్ని సత్యాలు మరియు నియమాలు మన అంశమునకు సంబంధించినవి గనుక వాటిని ఉపయోగించుట మన యొక్క ఉద్దేశమైయున్నది. అదే సమయములో యేసుక్రీస్తుచే పేర్కొనబడిన సందర్భమునందు, ఇతర లేఖన భాగములన్నింటిని చదువునప్పుడు తీసుకొను జాగ్రత్తలు, ఈ ఉపమానములను చదువుటలో మనము తీసుకొనవలెను. యేసు మనకు యేమి చెప్పుచున్నాడో అడుగుటకు ముందు, ఆయన అప్పటి శ్రోతలకు యేమిచెప్పెనో మనము మొదట అర్థము చేసుకొనవలెను.

## పాఠము

దేవుడు రెండువేల సంవత్సరములు ఇశ్రాయేలు ప్రజలతో తనకుమారత్వ ప్రణాళి కను వైభవమునకు తీసుకొని వచ్చుటకు పనిచేసెను. ఇశ్రాయేలీయులు దేవుని బిడ్డ లుగా గుర్తించబడిరి. నిర్గమ. 4:22,23; ద్వితీయోప. 32:5,6; హోషేయ 11:1 చూడుము. అయినప్పటికి, వారియొక్క బుద్ధినిబట్టి కుమారులుగా కాకుండా, దాసుల వలె ప్రస్తావించబడిరి. దేవుని కుమారులుగా వృద్ధి నొందుటలో నేడు మనకు సహాయము చేయునట్టి ఆశీర్వాదములు పొందుటకు ఇశ్రాయేలీయులు ఆనాడు సిద్ధముగా లేరు. గలతీ 4:1-6 మరియు హెబ్రీ 3:1-6 చదువుము.

అబ్రాహాము జీవించిన కాలములో అన్యజనులు దేవుని తిరస్కరించిరి. రోమా 1:18-23 చూడుము. దేవుని గూర్చిన సత్యమును వారు అడ్డగించిరి. శరీరము మరియు ఆత్మ అను రెండు భాగములు గలవారిగా ఎట్లు నిర్మించబడిరో దానినిగూర్చిన ఆలోచనను వారు కోల్పోయిరి (మత్తయి 10:28; 2 కొరింథీ. 4:16). వారు తమ్మును తాము బాహ్య/అంతరంగ మానవునిగా దృష్టించలేకపోయిరి. వారి యొక్క బాహ్య మానవుడు వున్నలాగుననే దేవునిని సృష్టించి మరియు ఆరాధించుటకు యేక దృష్టి వారిని నడిపించెను. తమ అంతరంగమున వున్నవాని పోలికకు సంబంధించిన వానిగా దేవుని వారు గుర్తించినట్లయిన వారు యెహోవా దేవునిని వెంబడించి యుండెడివారు (యాకోబు 3:9). ఆ కాలమునందు దేవునితో గల వారి యొక్క సంబంధము ఈ క్రింది లేఖన భాగమునందు క్లుప్తముగా చెప్పబడెను.

> *ఆ కాలమందు ఇశ్రాయేలుతో సహపౌరులుకాక, పరదేశులును, వాగ్దాన నిబంధనలు లేని పరజనులును, నిరీక్షణ లేనివారును, లోకమందు దేవుడు లేనివారునైయుండి క్రీస్తుకు దూరస్థులైయుంటిరని మీరు జ్ఞాపకము చేసుకొనుడి.* ఎఫెసీ 2:12.

సమస్త మానవాళి దేవుని యొక్క పోలికయందు సృజించబడిరి మరియు మరి యే ఇతర ఉద్దేశము చొప్పున కాకుండ ఆయన బిడ్డలుగా నుండుటకు సృజించబడిరి (హెబ్రీ 12:5). దేవుడు ప్రత్యేకపరచుకొను చర్యతో అబ్రాహామును ఆశీర్వదించిన తరువాత భూమియందలి ప్రజల సమూహమంతయు అన్యులుగా (ఇశ్రాయేలునకు సంబంధించి) బైబిలునందు గుర్తించబడిరి. దేవుని యొక్క నిబంధనను వారు గైకొనువారై యుండలేదు. ఇది గొప్ప మర్మమాయెను, దేవుడు ఈ అన్యజనులతో యేమిచేయునో అనునది, పరలోకమందు కూడా మర్మముగా నుండెను. ఆ మర్మము నకు పరిష్కారము ఇప్పుడు తెలియజేయబడెను. ఎఫెసీ. 3:1-12 చదువుము.

> *దేవుడు మన ప్రభువైన క్రీస్తుయేసునందు చేసిన నిత్యసంకల్పము చొప్పున పర లోకములో ప్రధానులకును అధికారులకును, సంఘము ద్వారా తనయొక్క నానా విధమైన జ్ఞానము ఇప్పుడు తెలియబడవలెనని ఉద్దేశించెను. ఎఫెసీ. 3:10*

యేసు రాజయినప్పుడు దేవుని రాజ్యములోనికి అన్యజనులు అనుమతించబడిరి, కాని అది వెనువెంటనే జరుగలేదు. అపొస్తలుల కార్య గ్రంథమును చదువుట ద్వారా, కేవలము యూదులకు మాత్రమే సువార్త ప్రకటించబడిన కాలము ఒకటున్నదని మనము చూడగలము. చివరగా, కొర్నేలి, అసలైన అన్యుడు, మొదటిసారిగా, అపొస్తలుల కార్యము 10వ అధ్యాయమునందు దేవుని యొుక్క రాజ్యములోనికి అనుమతించబడెను. మత్తయి 22:1-14 నందు యేసు చెప్పిన ఉపమానము ఆయన భూమిమీద నున్నప్పుడు ఆయన చేసిన సువార్త, అదే విధముగా అపొస్తలుల కార్య గ్రంథమునందలి ఆయన యొక్క సువార్త ప్రకటనను సమాంతరముగా చేయుచున్నది. యేసును మెస్సీయగా అంగీకరించని యెరూషలేమునందలి యూదులు రాజు యొక్క ఆహ్వానమును తిరస్కరించినవారైతే గనుక, క్రీ॥శ॥ 70సం॥నందు రోమా సైన్యముచే యెరూషలేము నాశనము గావించబడుట యేడవ వచనమునందు చక్కగా సరిపోవును.

ఇప్పుడు మరల పరిసయ్యుల నాయకుని ఇంటిలో భోజనము చేయుచున్న యేసు నొద్దకు వద్దాము. లూకా 14:15-24 చూడుము. అట్టి రీతిగానే తిరిగి యివ్వలేని జనులను కూడా అతిథుల పట్టికలో చేర్చవలెనని యేసు భోజనము చేయుచున్నప్పుడు సలహా యిచ్చెను. ఏమైనప్పటికీ, ఈ రకమైన ఆతిథ్యమిచ్చువానికి ఆశీర్వాదములు నీతిమంతుల పునరుత్థానమునందు వుండును. ఇది ఆహ్వానించబడినవారిలో ఒకడు ఈక్రింది పేర్కొన్న గాఢమైన తీర్మానము చేయునట్లు చేసెను. "దేవుని రాజ్యములో భోజనము చేయువాడు ధన్యుడు." (లూకా 14:15).

యేసు ఈ అవకాశమును, యూదులు తమ యొక్క వ్యక్తిగతమైన ప్రయో జనములను బట్టి, దేవుని రాజ్యము యొక్క పౌరులు కాలేరని యూదులందరు తెలిసికొనునట్లు ఉపయోగించెను. అన్యులు ఖచ్చితముగా "దేవుని రాజ్యములో భోజనము" చేయుదురని కూడా ఆయన సూచించెను. అనేక యూదులను రాజ్యమునకు వెలుపట కొనసాగునట్లు చేసిన అటువంటి "స్వలాభము" నేడును అనేకులను వెలుపట నుండునట్లు చేయుచున్నది. అటువంటి స్వప్రయోజనములు ఈ లోకము యొక్క భౌతిక సంబంధమైన సంగతులను కేంద్రముగా చేసుకొనియున్నవి.

ఈ రెండు ఉపమానములను బట్టి, మొదటిగా ఆహ్వానించబడిన వారు ఆహ్వాన మును అంగీకరించనప్పుడు, ఇతరులు ఆ పిలుపును అందుకొనిరి. లూకా సువార్త యందలి ఉపమానము అన్యులనందరిని పిలచునంత దూరము వెళ్లలేదు. యేసు ఆహ్వానించువానిచే పిలువబడిన వారికంటే యూదులు తక్కువ స్థాయి జ్ఞానము కలిగియున్నారని తెలియజేయుటై యుండవచ్చును. ఏమైనప్పటికీ, మత్తయి 21 మరియు 22 అధ్యాయములయందు వున్న ఉపమానములు ఖచ్చితముగా ప్రతి దేశము (జాతి) నుండి ప్రతి ఒక్క మానవుని చేర్చును. అపొస్తలుల కార్య గ్రంథము నందు, క్రీస్తు రాజ్యమునందు కొర్నేలి కుటుంబమునకు స్థానము అనుగ్రహించబడిన తరువాత కూడా ఇటువంటి సంఘటనలు సువార్త ప్రకటనా పనిలో సంభవించుట కొనసాగు చుండినట్లు మనము చూడగలము. సమస్త జనులు తన బిడ్డలుగానుండుట కొరకైన దేవుని యొక్క సంకల్పమును గూర్చి కొందరు యూదులు సంతోషముగా లేరు (అపొ. కార్య. 13:45,46).

అన్యులైన అనేకులు తాము పాపులమని గుర్తెరిగి, యేసుక్రీస్తు ద్వారా అను గ్రహించబడిన దేవుని కృపను సంతోషముగా స్వీకరించిరి. అనేక మంది యూదులు పాపుల యొక్క పాత్రను అంగీకరించలేదు ఫలితముగా, వారు దేవుని యొక్కకృపను తిరస్కరించిరి. ప్రతి ఒక్కరు మానసిక పరిపక్వత చెంది చెడును ఎన్నుకొని పాపులుగా అగుదురు. దేవుని యొక్క కుమారత్వ కార్యక్రమము నీతి కొరకై పిలచుచున్నది కాని లేఖనము ఈలాగు చెప్పుచున్నది "అందరును పాపము చేసి దేవుడు అనుగ్రహించు మహిమను పొందలేకపోవుచున్నారు" (రోమా 3:23). అందును బట్టి, "అందరియెడల కరుణ చూపవలెనని, దేవుడు అందరిని అవిధేయతా స్థితిలో మూసివేసి బంధించి యున్నాడు" (రోమా 11:32).

ఇప్పుడు దేవుడు సమస్త దేశముల నుండి పాపులను తన కుమారులుగా మరియు కుమార్తెలుగా నుండుటకు పిలచుచున్నాడు. ఒకరు తప్పక గుర్తించవలసిన మొట్ట మొదటి సంగతి అతడు లేదా ఆమె పాపియని గుర్తించవలెను మరియు యేసు రక్తము వారి పాపమును తీసివేయును, వారి యొక్క మనస్సాక్షి నుండి కూడా తీసి వేయును (హెబ్రీ 9:13,14). అయితే, అది కుమారత్వ కార్యక్రమమై ఉన్నందున, మనము పాపులమయిన తరువాత కూడా మానవాళి ఎల్లప్పుడు ఎంపిక చేసుకొను అవకాశమును కలిగియుండెను. అనేక మంది, ఆదాము, హవ్వలు పాపము చేయుదురని దేవునికి తెలసినట్లయిన, దేవుడు వారికి స్వయం నిర్ణయాధికారమును ఎందుకు

ఇచ్చెనో తెలియక ఆశ్చర్య పడుచుండిరి. దేవుని యొక్క కుమారత్వ కార్యక్రమము, నిర్ణయించుకొను స్వేచ్ఛను కోరుచున్నది.

యూదులకు పితరుల ద్వారా చేయబడిన వాగ్దానములన్నిటికి జవాబుగా లేఖనములు యేసును చిత్రీకరించును. అన్యులు వాగ్దానములను పొందు విశ్వాసులయిన పితరులను కలిగి యుండలేదు. అయినప్పటికి, యేసు ద్వారా వారి కొరకు దేవుని యొక్క కృప ఇప్పుడు అనుగ్రహించబడెను (రోమా 15:8-12). మన ఈ పాఠమునకు ఆధారము చేసుకొనిన ఉపమానము పేర్కొన్నట్లుగా, యేసును యూదులు తిరస్కరించిరి గనుక అన్యులను అంగీకరించుటకు దేవుడు తీసుకొనిన నిర్ణయము ఆగ్రహముతో వెంటనే తీసుకొనిన నిర్ణయము కాదు. అన్యులను గూర్చిన దేవుని ప్రణాళిక, ఇశ్రాయేలీయుల భవిష్యత్తుతో దగ్గరగా అల్లబడినదని తెలియజేయు అనేక పాతనిబంధన లేఖనములను రోమా పత్రిక సూచించుచున్నది.

*మరియు యెషయా ఈలాగు చెప్పుచున్నాడు - "యెష్షయిలోనుండి వేరుచిగురు, అనగా అన్యజనుల నేలుటకు లేచువాడు వచ్చును, ఆయన యందు అన్యజనులు నిరీక్షణ యుంచుదురు"*

*రోమా 15:12*

యేసుక్రీస్తు రాజ్యము దేవుడు సృష్టి చేయుటలోని తన ఉద్దేశమును నెరవేర్చుట కొరకు దేవుని యొక్క చివరి ప్రయత్నమైయున్నది. యేసు మనకు మాదిరియై యుంటుండగా, ఆయనతో దేవుని కుమారులుగా వృద్ధి చెందుటయే యేకైక కార్య క్రమము. నిత్యముండు దేవుని యొక్క గృహస్తులలో మనము ఒక భాగముగా నుండవలెనని ఆశించిన, మనము యేసును మన రాజుగా అంగీకరించవలెను. అదియేమిటనగా, మన జీవితమునకు సార్వభౌమాధికారిగా ఆయనను చేసుకొనవలెను. మనము యూదులమయిన లేదా అన్యులమయిన మనమందరము దేవుని రాజ్యము లోనికి క్రొత్తగా జన్మించుటచే ప్రవేశించవలెను.

*ఆయన మన సమాధానమైయుండి.............మధ్య గోడను పడగొట్టి, మన ఉభయులను ఏకము చేసెను.... ఎఫెసీ. 2:14*

*కాబట్టి మీరిక మీదట పరజనులును పరదేశులునై యుండక, పరిశుద్ధులతో ఏక పట్టణస్థులును దేవుని యింటివారునై యున్నారు. ఎఫెసీ. 2:19*

అనేకులైన అన్యజనులను గూర్చిన మర్మము మరియు అబ్రాహాము యొక్క కాలమునందు దేవునిచే వారు తిరస్కరించబడుటకు గల మర్మము యేసును తమ జీవితములలో యేలనిచ్చు వారందరి విషయంలో ఇప్పుడు పరిష్కరించబడెను. అది "మీయందున్న క్రీస్తు, మహిమ నిరీక్షణయైయున్నాడు" (కొలొస్స. 1:27). ఇది కూడా యూదులు యెదుర్కొంటున్న సమస్యలకు సమాధానమైయున్నది.

## చర్చ కొరకైన ప్రశ్నలు

1. ఎవరు యూదులకు అన్యులకు మధ్య భేదమును కలుగజేసెను? ఎందుకు కలుగ జేసెను?
2. ఈ రెండు గుంపులను ఒక్కటిగా చేయుట కొరకైన దేవుని యొక్క ప్రణాళిక యేమైయున్నది?
3. దేవుని బిడ్డలుగా తనతో యూదుల యొక్క సంబంధమును గూర్చి మరియు నేడు క్రైస్తవులతో గల సంబంధమునకు గల తేడా యేమైయున్నది?
4. ఎట్లు అన్యులు ఇతర దేవుళ్ళను ఆరాధించిరి?
5. అన్యులకు సంబంధించిన మర్మము ఎట్లు వెల్లడియాయెను?
6. ఎట్లు అపొస్తలుల కార్య గ్రంథమునందలి మొదటి పది అధ్యాయములు మన పాఠమునందలి ముఖ్య లేఖన భాగమున్(వచ)నకు సంబంధించినవి?
7. లూకాచే వ్రాయబడిన గొప్ప విందును గూర్చిన ఉపమానమును చెప్పునట్లు యేసును యేది ప్రభావితము చేసెను?
8. దేవుని రాజ్యము కంటె ఎక్కువగా యూదులు ఆసక్తిని కనుపరచు కొన్ని సంగతులను పేర్కొనుము?
9. అనేక మంది యూదులు వ్యక్తిగతముగా అంగీకరించని వేటిని తమ్మును గూర్చియే అని అనేకులైన అన్యులు గుర్తించిరి?
10. నేడు యేయే జాతుల నుండి (జనాంగముల నుండి) దేవుడు తన కుమారులను పిలుచుచున్నాడు?
11. ఎట్లు రోమా 15:8-12 ఈ పాఠమునకు సంబంధము కలిగియున్నదో వివరించుము?
12. ఎప్పుడు దేవుడు తన బిడ్డలుగా అన్యులను పిలువవలెనని నిర్ణయించుకొనెను?